యువత సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

మారుతీనగర్ : ట్రస్ట్ సభ్యులతో మాట్లాడుతున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్స్ ప్రారంభం

మారుతీనగర్, డిసెంబర్ 18: యువత చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో దాతల సహకారంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన (అంబులెన్స్) వాహనానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు చేయగా డోనర్ గడ్డం రవితో రిబ్బన్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాజిక సేవను బాధ్యతగా నిర్వహించాలని ట్రస్ట్ సభ్యులకు సూచించి, యువతకు ఉపయోగపడే మంచి పుస్తకాలను ఏర్పాటు చేయాలని, వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యేకు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ నేత ఒజ్జెల శ్రీనివాస్, చిట్టాపూర్ సహకార సంఘ అధ్యక్షుడు నేరెళ్ల మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సతీశ్‌రెడ్డి, నేమూరి సత్యనారాయణ, సభ్యులు పసునూరి ఆనంద్, మనోజ్, వాసు, నరేశ్, మణిదీప్, మనోహర్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

అధికారులతో ఎమ్మెల్యే సంజయ్ సమీక్ష

కోరుట్ల, డిసెంబర్ 18: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య, ఆరోగ్య, నీటి పారుదల శాఖ అధికారులతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖానల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం దవాఖానలకు అందిస్తున్న నిధుల వినియోగం, ఔషధాల లభ్యత, వైద్యుల ఖాళీలు, సాధారణ ప్రసవాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దవాఖానల్లో నెలకొన్న సమస్యలు, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఇంటింటికీ సక్రమంగా మిషన్ భగీరథ నీటి సరఫరాపై నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీధర్, ప్రోగ్రామింగ్ అధికారి సమియొద్దీన్, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ సుదక్షిణాదేవి, కోరుట్ల, మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్, సునీతారాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు యాత్ర ప్రారంభం

మెట్‌పల్లి, డిసెంబర్ 18: కోరుట్ల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఘన విజయం సాధించడంతో జోగిన్‌పల్లి గ్రామానికి చెందిన 60 మంది సోమవారం తిరుపతికి ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. మెట్‌పల్లిలో ఎమ్మెల్యే బస్సు యాత్రను కొబ్బరికొట్టి ప్రారంభించారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యేగా గెలిస్తే తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లి స్వామి వారికి మొక్కులు చెల్లించుకుంటామని వారు మొక్కుకున్నారు. సంజయ్ గెలుపొందడంతో వేంకటేశ్వర స్వామివారికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుపతికి ప్రత్యేక బస్సులో వెళ్లారు. ఇక్కడ సర్పంచ్ రాజేశ్, నాయకులు సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్‌రావు, రాజనర్సయ్య, నరేశ్, బుచ్చిరెడ్డి, దేవారెడ్డి, రాజేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఐక్యూమైండ్ ఆధ్వర్యంలో ముఖాముఖి

మారుతీనగర్, డిసెంబర్ 18 : విద్యార్థులు నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఐక్యూమైండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గంలోని విద్యార్థులకు ఉద్యోగవకాశాలను కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కిట్లను ఐక్యూమైండ్స్ నిర్వాహకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, ఐక్యూ మైండ్స్ మేనేజ్‌మెంట్ నిర్వాహకులు యాసిన్ బిసిమ్మిల్లా, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో భక్తులకు అన్నదానం

పెగడపల్లి, డిసెంబర్ 18: మండలకేంద్రంలో స్వయంభూ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకోగా, ఒరుగల రాజేశం– వెంకటమ్మ దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గంగారెడ్డి, పోచయ్య, సభ్యులు పార్థసారధి, నర్సింహారెడ్డి, కొమురెల్లి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, ఆలయ పూజారి శ్రీనివాస్‌శర్మ తదితరులున్నారు.

వేములవాడ గోశాలకు గడ్డికట్టల వితరణ

గొల్లపల్లి, డిసెంబర్ 18: గోవిందపల్లి గ్రామానికి చెందిన ముస్కు తిరుపతి రెడ్డి సోమవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలకు గడ్డి కట్టలను వితరణ చేశారు. ట్రాక్టర్‌లో 60 గడ్డికట్టలను లోడ్ చేయించి పంపించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ హిందూ యువసేన మండలాధ్యక్షుడు గణేశ్, ఆనందరెడ్డి, రవితేజ, వెంకటరమణా రెడ్డి, రాజ్‌గోపాల్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

జగిత్యాల రూరల్, డిసెంబర్ 18: ధరూర్ గ్రామంలో సోమవారం వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొని పోషణ్ అభియాన్ పథకం ఉపయోగాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో వీరలక్ష్మి, ప్రజాప్రతినిధులు, పోషణ్ అభియాన్ అధికారులు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, డిసెంబర్ 18: బీర్‌పూర్ మండలంలోని రేకులపల్లి, చిన్నకొల్వాయి, కోమన్‌పల్లి, కొల్వాయి గ్రామాల్లో సోమవారం వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాణిమైత్రి రెడ్డి, ఎంపీవో రామకృష్ణరాజు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

కోరుట్ల, డిసెంబర్ 18: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణ, మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో నిబద్ధతతో పని చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రాజు, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షుడు నయీం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 16: విట్టంపేట గ్రామంలో సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర ఘనంగా జరిగింది. ఆలయ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమం చేశారు. అనంతరం అర్చకుడు నంబి కిషన్‌శర్మ వేద మంత్రోచ్చారణలతో పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రాజారెడ్డి, ఎంపీటీసీ సదిరం లక్ష్మి, మెట్లచిట్టాపూర్ సర్పంచ్ బద్దం శేఖర్, వీడీసీ సభ్యులు రాములు, నర్సయ్య, శంకర్, గంగాధర్, రాజమల్లు, శంకర్, కిషన్, వెంకటేశ్, గంగారాం, శేఖర్, చిన్ననర్సయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన

జగిత్యాల టౌన్, డిసెంబర్ 18: జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్‌లో తెలంగాణ నేషనల్ గ్రీన్‌క్రాప్స్, కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులకు జనపనార సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డీ చంద్రకళ, ఎన్జీసీ ఇన్‌చార్జి ఆనంద్‌రావు, ఉపాధ్యాయులు బోనగిరి దేవయ్య, సూర్య ప్రకాశ్, రజిత, పద్మ, విద్య, శ్రీనివాస్, అనిత, స్వరూప పాల్గొన్నారు.

గత ప్రభుత్వం మాదిరిగానే పీఆర్సీ ఇవ్వాలి

కోరుట్ల, డిసెంబర్ 18: ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 43 శాతం పీఆర్సీని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇవ్వాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం అన్నారు. సోమవారం అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం పక్షోత్సవాలను పురస్కరించుకొని డిమాండ్ల దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ నేతృత్వంలో సమస్యల సాధనకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తమకు అన్ని విధాలా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తమకు అండగా ఉంటామని భరోసా కల్పించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్లాల లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు మహ్మద్ సైఫొద్దీన్, రాములు, చిలుక గంగారాం, రాజయ్య, తుంబురు స్వామి, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వలస కార్మికుల ఆరోగ్యంపై చర్చ

జగిత్యాల టౌన్, డిసెంబర్ 18: అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని యోగి రెస్టారెంట్‌లోని సమావేశ మందిరంలో ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు మంద భీంరెడ్డి మాట్లాడుతూ, భూకంపాలు, సునామీలు, తుఫాన్లు, అకాల వర్షాలు, వరదలు, కరువు లాంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల భారత్‌లో ప్రజల జీవనోపాధికి ముప్పు ఏర్పడి అంతర్గత, అంతర్జాతీయ వలసలకు దారి తీస్తున్నదన్నారు. అధిక వేడి వల్ల మధ్యప్రాచ్య గల్ఫ్ దేశాల్లో పనిచేసే వలస కార్మికుల ఆరోగ్యం, ఉపాధిపై ప్రభావం చూపుతుందన్నారు. ప్రవాసీ మిత్ర లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ, వాతావరణంలో తీవ్ర మార్పుల వల్ల ఇటు భారత దేశంలో అటు గల్ఫ్ దేశాల్లో వలస వెళ్లే కార్మికుల జీవితాలపై ప్రభావం కలిగిస్తున్నదన్నారు. గల్ఫ్ కార్మికులు వృత్తి సంబంధ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గల్ఫ్ కార్మిక నాయకుడు షేక్ చాంద్ పాషా అన్నారు. వ్యవసాయం అనుబంధ పరిశ్రమలలో గల్ఫ్ రెటనీలు ఉపాధి పొందే మార్గాలను వ్యవసాయ నిపుణుడు గొల్లపల్లి రత్నాకర్ వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు గుయ్య సాయికృష్ణ యాదవ్, దీకొండ కిరణ్, గల్ఫ్ వలసలపై పరిశోధన చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాగరాజు, గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చిన వలస కార్మికులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన

జగిత్యాల, డిసెంబర్ 18: జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో ఇస్లాంపురాలోని మైనార్టీ మహిళలకు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపరవైజర్ రాణి, రిజ్వాన, ఖలేదా, సుధారాణి అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సాధికారత కేంద్రం, హేమశ్రీ, మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

కోరుట్ల : తాలిబొట్టు చూపుతున్న అర్చకులు

జగిత్యాల టౌన్, డిసెంబరు 18: జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో గల శ్రీ సుబ్రహణ్య స్వామి ఆలయంలో సోమవారం షష్టి సందర్భంగా భక్తులు స్వామి వారికి పాలాభిషేకం నిర్వహించారు. ఆలయ సేవా సమితి ట్రస్ట్ సభ్యులు భక్తులకు తగిన ఏర్పాటు, భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు మూడు వేల మంది భక్తులు పాల్గొన్నారు.

కోరుట్ల, డిసెంబర్ 18: పట్టణంలోని అయ్యప్ప జ్ఞాన సరస్వతీ మాత దేవాలయంలో సోమవారం సుబ్రహ్మణ్య షష్టి పురస్కరించుకొని శ్రీవల్లి దేవీ సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో స్వామి వారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణల మధ్య జరిపించారు. అంతకుముందు ఆలయంలో పుణ్యాహవాచనం, కల్యాణ క్రతువును నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ శాశ్వత గౌరవాధ్యక్షుడు చిద్రా ల నారాయణ, అడహక్ కమిటీ సభ్యులు గంధ్ర రాజేందర్‌రావు, అజయేందర్‌రావు, గడ్డం మ ధు, అంబటి శ్రీనివాస్, బట్టు హరికృష్ణ, కంఠేశ్వర సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జీపీ భవనం ప్రారంభం

రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభిస్తున్న విప్

మేడిపల్లి, డిశంబర్ 18: భీమారం మండలం రాగోజిపేట గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సర్పంచ్ బాలసాని లహరిక, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. కారోబార్లు సత్యనారాయణ, సురేశ్, గంగారాం, నరేశ్ ఆదిశ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, సర్పంచ్ దుంపేట లక్ష్మీనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి, నాయకులు చేపూరి నాగరాజు, చారి, లక్ష్మణ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అడ్లూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

వెల్గటూర్, డిసెంబర్ 18: ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వ విప్‌గా ఎన్నికైనా సందర్భంగా వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పూదరి రమేశ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు దుంపటి సత్యం, ఇంజాపురి రాకేశ్, నైనాల సత్తయ్య, పిట్టల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.